క్లుప్తంగా

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

డిచ్‌పల్లి: వేసవికాలం ప్రారంభమతున్నందున గ్రామాల్లో తాగు నీటి సమస్యలు రాకుండా గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రవీందర్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు కొనసాగించాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా చూడాలని టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఏపీవో సుధాకర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షీటీంలపై అవగాహన



నిజామాబాద్ సిటీ: నగరంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలో శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో షీటీం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. 5వ టౌన్ ఎస్సై స్రవంతి కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడారు. మహిళలు, విద్యార్థినులపై వేధింపులను అరికట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం షీటీమ్స్‌ను ప్రారంభించిందన్నారు. ఆపదలో ఉన్న వారు డయల్ 100కు ఫిర్యాదు చేయవలసిందిగా కోరారు. అధికారులు అప్పారావు, క్లబ్ ప్రతినిదులు భూలోకం విజయకాంతరావు, బంగారు వీర బ్రహ్మం, కోటగిరి చంద్రశేఖర్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భార్గవి, అధ్యాపకులు సుమాంజలి, షీటీం కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నిజామాబాద్ రూరల్: ప్రభుత్వం వెంటనే ఎరుకల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎరుకల (గిరిజన)హక్కుల ఐక్య పోరాట సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోనేరు సాయికుమార్ కోరారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఎరుకల, గిరిజల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

నియామకం..



సిరికొండ: సిరికొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్‌గా నాయిడి చిన్నారెడ్డి నియామకమయ్యారు. గత చైర్మన్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్‌లపై మెజార్టీ పాలక వర్గ సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రకటించడంతో వారు పదవులను కోల్పోయారు. కొత్త చైర్మన్ ఎన్నిక జరిపేంత వరకు డైరెక్టర్లు ప్రతిపాదించిన కొండూర్‌కు చెందిన డైరెక్టర్ చిన్నారెడ్డిని ఇన్‌చార్జి చైర్మన్‌గా నియమిస్తు డీసీవో శ్రీనివాసరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, గంగాధర్, నర్సయ్య, గోవింద్, బాబన్న, లింగం, సీఈవో మహ్మద్ అలీ, సిబ్బంది భూపతిరెడ్డి, గిరిధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా



నిజామాబాద్‌నాగారం: బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర పడొద్దని, అండగా ఉంటానని అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా భరోసా ఇచ్చారు. మళ్లీ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా పార్టీ కార్యకర్తలతో ఆయన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నగరంలో బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కాంగ్రెస్ అమలుకాని హామీలనిచ్చి ప్రజలను మోసం చేసారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సిర్పరాజు, సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, రవి చందర్, దండు చంద్ర శేఖర్, దారం సాయిలు, మాయావర్ సాయిరాం, రాజేంద్రప్రసాద్, మీర్ మజాజ్ అలీ,నవీద్ ఇక్బాల్, ఫయాజ్, కార్పొరేటర్లు ఖుద్దూస్, లావణ్య నవీన్, ధర్మపురి, ఉమారాణి శ్రీనివాస్, ఉమారాణి ముత్యాలు, సాయివర్ధన్, గాండ్ల లింగం రాజు పాల్గొన్నారు.



● పునరుద్ధరిస్తే..

పూర్వవైభవం..

నగరంలోని ఖిల్లా కోట అనగానే గుర్తుకు వచ్చేది ఛత్రపతి శివాజీ మహరాజ్ గురువు సమర్థ రాందాస్ నిర్మించిన రామాలయం. కోటలోని రామాలయం మాత్రమే ప్రసిద్ధి గాంచింది. కానీ కోటలో ఎన్నో చారిత్రక కట్టడాలు నిజాం పాలనలో కనుమరుగయ్యాయి. వాటిని ప్రస్తుత పాలకులు స్పందించి వెలుగులోకి తేస్తే నేటి తరానికి చరిత్రను తెలుసుకునేందుకు ఉపయోగపడతాయి. వాటిపై సాక్షి సండే ప్రత్యేక కథనం..


- ఆనవాలు కోల్పోయిన ఖిల్లా కోట
- చరిత్రను తెలిపేలా తీర్చిదిద్దితే నేటి తరానికి ఉపయోగకరం

మన చరిత్ర Sunday City

నిజామాబాద్ సిటీ: రాష్ట్రకూట రాజవంశంలో ప్రసిద్ధిచెందిన ఇంద్రుడు క్రీ.శ 914–928 మధ్య కాలంలో ఇందూరు(నేటి నిజామాబాద్)ను పాలించినప్పుడు 3900 చ. గ వైశాల్యంలో ఖిల్లా కోటను నిర్మించగా ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉండటం విశేషం. చరిత్ర ఆదారంగా శ్రీ సమర్థ రాందాస్‌జీ ఈ కొండపై రఘునాథ మందిరాన్ని నెలకొల్పారు. ఆనాటి రాజులు తమ పాలనకు, విజయాలకు చిహ్నాలుగా కోట ఆవరణలో ఎన్నో కట్టడాలు నిర్మించారు. కానీ ప్రస్తుతం ఈ చారిత్రక కట్టడాలు ఆనవాలు కోల్పోయాయి.



దీపస్తంభంపై చెక్కిన బొమ్మ



దశమ స్తంభంపై చెక్కిన శిల్పాలు

కోటలోని కట్టడాలు..

- కోటలో ఓ మూలన 53 అడుగుల అఖండ శిలా ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై గరుడ దీపం వెలిగిస్తే చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఈ దీపాన్ని చూసి దేవుడి గుడిలో దీపం వెలిగిందని తమ గ్రామాలలో దీపాలు వెలిగించేవారని ప్రతీతి.
- నిజాం ప్రభుత్వ హయంలో ఖిల్లా కోటను స్వాధీన పర్చుకుని కోటను జైలుగా మార్చారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నడుచుకున్న వారిని ఈ జైలులో బంధించే వారు. జైలు నుంచి ఎవరూ తప్పించుకోకుండా ప్రహరీ నిర్మించారు.
- ప్రహరీ నిర్మాణంలోనే శిలాధ్వజ స్తంభం, దశ స్తంభం కలిసిపోయాయి. దీంతో ఎంతో చరిత్ర కలిగిన ఈ రెండు స్తంభాల చరిత్ర కనుమరుగైపోయింది.
- 53 అడుగుల అఖండ శిలాధ్వజం సగం వరకు విరిగి కిందపడగా, దానిని అక్కడే భద్రపరిచారు. స్తంభాన్ని తిరిగి ఏర్పాటు చేస్తే చరిత్ర పూర్వ వైభవము సంతరించుకుంటుంది. అలాగే స్తంభాలపై చెక్కిన అద్భుత దేవుళ్ల చెక్కడాలకు తిరిగి రూపం ఇస్తే ఈ తరానికి చరిత్ర తెలిపినట్లు అవుతుంది.



ఖిల్లాకోట గోడలో కలిసిపోయిన దీపస్తంభం

సొరంగ మార్గాలు..

ఖిల్లా కోట నుంచి సిర్నాపల్లి గడి, డిచ్‌పల్లి రామాలయం, సారంగపూర్ హనుమాన్ మందిరాలకు సొరంగ మార్గాలను సూచించే గుర్తులు ఖిల్లా గోడపై ఉన్నాయి. ఖిల్లా కోట పక్కన బొడ్డెమ్మ చెరువు(రఘునాథ ట్యాంక్) ఉంది. రఘునాథుడనే మహర్షి ఖిల్లాలోని ప్రత్యేక సొరంగమార్గం గుండా ఈ బొడ్డెమ్మ చెరువులో నిర్మించిన శిలా కట్టడము వరకు వెళ్లి అక్కడ స్నానమాచరించి వచ్చేవారని చరిత్ర చెబుతోంది. ఖిల్లా జైలులోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు జరిగిన తొలి ఉద్యమంలో ప్రముఖ కవి దాశరథిని బంధించారు. దీంతో ఈ జైలు పేరు మరింత వెలుగులోకి వచ్చింది. జైలులో దాశరథి గడిపిన గదిను పర్యాటకంగా తీర్చిదిద్దటానికి గత ప్రభుత్వ హయంలో పనులు మొదలై ఆగిపోయాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎంతో చరిత్ర కలిగిన ఖిల్లా కోటకు తిరిగి పూర్వ వైభవము సంతరించేలా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.



కోటగోడలో దశమ స్తంభం

సంక్షిప్తం

ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం



సుభాష్‌నగర్: ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు ఎమ్మెల్సీని సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘ ప్రతినిధులు ప్రశాంత్‌కుమార్, వేణుగౌడ్, శ్రీనివాస్‌రావు, భూపతిప్రభు, తదితరులు పాల్గొన్నారు.




సిరికొండ: జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను శనివారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించారు. నాయకులు బాకారం రవి, రాంరెడ్డి, రాజేందర్‌గౌడ్, జీవన్‌రెడ్డి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఇందల్వాయి: మండలంలోని తిర్మన్‌పల్లిలో ఓ పేద ముస్లిం కుటుంబానికి శనివారం మాజీ ఎంపీపీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి బియ్యం, రూ.10వేల ఆర్థికసాయం అందించారు. సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగాలపై అవగాహన



సిరికొండ : మండల కేంద్రంలోని కామదేను జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం ఆర్మీ ఉద్యోగాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మాజీ ఆర్మీ ఉద్యోగి రాజేశ్వర్ కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. ఆర్మీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడిందని వచ్చే నెల 22వ లోపు దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆసక్తిగలవారికి శిక్షణ ఇస్తామన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య, ఆర్మీ ఉద్యోగి శ్రీకాంత్ పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక సమావేశం



డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామరావు మాట్లాడుతూ.. సెక్యులరిజమ్, ఫెడరలిజమ్, జ్యుడీషియల్ రివ్యూ అనేవి రాజ్యాంగ మౌలిక అంశాలని వాటిని పార్లమెంట్ తొలగించటానికి వీలులేదన్నారు. భారత రాజ్యాంగంలో లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియల్ మూడు స్వతంత్ర విభాగాలని బర్ధిపూర్ సొసైటీ చైర్మన్ రామకృష్ణ తెలిపారు. మండల కన్వీనర్ తలారి సాయన్న, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వనిత, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు దివ్యాంగుల వినతి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో దివ్యాంగులు సమావేశం నిర్వహించుకునేందుకు అవసరమైన భవనానికి స్థలం కేటాయించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు కోరారు. ఈమేరకు వారు శనివారం తహసీల్దార్ రామలింగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు కంఠేశ్వర్ బీరప్ప, సభ్యులు ఉన్నారు.

తెయూ ఏబీవీపీ నూతన కార్యవర్గం



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ లో శనివారం తెయూ ఏబీవీపీ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా అమృత్‌చారి, ఉపాధ్యక్షులుగా పావని, సింహాద్రి, కార్యవర్గసభ్యులుగా తరుణ్, అనిల్, రాకేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏబీవీపీ తెలంగాణ స్టేట్ యూనివర్సిటీల కన్వీనర్ జీవన్, జాతీయ కార్యవర్గ సభ్యులు శివ, ఇందూరు విభాగ్ సంఘటనా కార్యదర్శి రాజు సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు , ప్రమోద్, సురేష్ పాల్గొన్నారు.

ఖిల్లా రామాలయంలో ప్రత్యేక పూజలు



నిజామాబాద్ సిటీ: నగరంలో ప్రసిద్ధిగాంచిన ఖిల్లా రామాలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సం సంప్రోక్షన కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. మూడురోజులపాటు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అర్చకులు కందకై నరసింహమూర్తి తెలిపారు. శనివారం అగ్నిప్రతిష్ఠ, జలాధివాసం వంటి పూజలు నిర్వహించారు. నేడు నిర్వహించనున్న పూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా కేసీఆర్, బాజిరెడ్డి జన్మదిన వేడుకలు






దుబ్బాకలో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నేతలు.. సిరికొండలో..


డిచ్‌పల్లి/సిరికొండ/ధర్పల్లి/నిజామాబాద్ రూరల్/ఇందల్వాయి/జక్రాన్‌పల్లి: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శనివారం మాజీ సీఎం కేసీఆర్, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లో పార్టీ నేతలు కేట్ కట్ చేసి, సంబురాలు చేసుకున్నారు. అలాగే ఆస్పత్రులు, బడుల్లో పండ్లు పంపిణీ చేశారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. నగరంలోని నీలకంఠేశ్వరాలయంలో జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్నేహ సొసైటీ ఆవరణలో మొక్కను నాటి, మానసిక వికలాంగులతో కలిసి కేక్ కోసి వేడుకలు జరుపుకున్నారు.



నీలకంఠేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న జెడ్పీచైర్మన్



ఇందల్వాయిలో..



జక్రాన్‌పల్లి మండలంలో..

కులగణనతో ఎంతోమేలు

ఆర్మూర్‌టౌన్: బడుగు బలహీన వర్గాల ప్రజలకు కుల గణనతో ఎంతోమేలు జరుగుతుందని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీలో కుల గణన తీర్మానం చారిత్రక ఘట్టమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికను రూపొందించేందుకు వీలుగా కులగణన చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని పేర్కొన్నారు.

నేటి చిత్రం..



ఫౌంటెన్లపై నిర్లక్ష్యమేల?

నగరంలోని కోర్టు చౌరస్తాలో గతంలో ఇరువైపులా వాటర్ ఫౌంటెన్‌లను ఏర్పాటు చేశారు. కానీ వాటికి నీటి సౌకర్యం ఏర్పాటు చేయక పోవడంతో వృథాగా మారాయి. ప్రస్తుతం వాటిని పట్టించుకునే వారు లేకపోవడంతో ఫౌంటెన్‌లో చెత్తాచెదారం పేరుకుపోయింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఫౌంటెన్‌లను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.



కోర్టు చౌరస్తాలోని ఫౌంటెన్‌లో పేరుకుపోయిన చెత్తాచెదారం

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

నిజామాబాద్ రూరల్: బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని జిల్లా బీసీ హక్కుల పరిరక్షణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాయవార్ రాజేశ్వర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణనపై తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం నగరంలో సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కులగణన చేపట్టడం, బీసీ సబ్ ప్లాన్‌పైన అసెంబ్లీలో చర్చించడం, బీసీలకు పెద్ద ఎత్తున నిధులు సమీకరించడం వంటి వాటితో రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. నాయకులు అశోక్, రమేష్, సత్యనారాయణ, సుదర్శన్, పురుషోత్తం, దాస్, మహేందర్ గౌడ్, లక్ష్మణ్, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.



రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీసీ సంఘ నాయకులు

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీ సంక్షేమానికి కృషిచేస్తోందన్నారు. కుల గణనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో వారికి ధన్యవాదాలు తెలిపారు.

బీసీల సంక్షేమానికి పెద్దపీట

ఖలీల్‌వాడి: బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజ నరేందర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పదేళ్లుగా బీసీల పట్ల బీఆర్ఎస్ చిన్నచూపు చూసిందన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,000	వెండి (కిలో)	75,600
22 క్యారెట్స్	59,015	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సెల్	రిటైల్		హోల్‌సెల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	60	80
పుదీనా	25	50	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 ఊరు పేరు భైరవకోన (తెలుగు) - 1.40, 7.35, 10.30, హనుమాన్ (తెలుగు) 4.30
- స్క్రీన్-2 ఈగల్ (తెలుగు) - 10.50, 10.30 మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) - 1.50, ఓయ్ (తెలుగు) 4.10, 7.20
- స్క్రీన్-3 ఈగల్ (తెలుగు) - 1.30, 4.30,7.30 హనుమాన్ (తెలుగు) - 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) - 12.20, తేరి బాతోమే (హిందీ) 3.00, ఓయ్ 6.10 ఊరు పేరు భైరవకోన (తెలుగు) 9.40
- స్క్రీన్-2 ఈగల్ - 12.00, 10.00 హనుమాన్ (హిందీ) 3.20, 6.40
- స్క్రీన్-3 రాజధాని ఫైల్స్ (తెలుగు) - 1.00 మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) - 4.20, 10.05
- స్క్రీన్-4 ప్రవీణ్ ఐపీఎస్ (తెలుగు) - 12.40, ఊరు పేరు భైరవకోన 4.20, మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) 7.20 తేరి బాతోమే (హిందీ), 10.00

- దేవి హనుమాన్ (తెలుగు)
- నటరాజ్ అంబాజీపేట మ్యారేజి బ్యాండ్(తెలుగు)
- లలితామహల్ ఈగల్ (తెలుగు)
- విజయ్ లాల్‌సలామ్(తెలుగు) 11.15, 6.15 యాత్ర-2 (తెలుగు) 2.15, 9.15